www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 284 ISSUE : 284 | బుధవారం, 11 మార్చి, 2026 WEDNESDAY, MARCH 11, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|


## ఏప్రిల్ 2, 3 తేదీల్లో అంతర్జాతీయ వస్త్ర సదస్సు



2 లో..

# గ్యాస్ సంక్షోభం!

- దేశవ్యాప్తంగా మూతపడుతున్న హోటళ్లు
- నిలిచిపోయిన వాణిజ్య ఎల్పీజీ సరఫరా
- కొద్దిపాటి నిల్వలతో నెట్టుకొస్తున్న ఆతిథ్య రంగం
- గృహ అవసరాలకే ప్రాధాన్యమంటున్న కేంద్రం
- దాదాపు 8 రాష్ట్రాల్లో మూతపడిన రెస్టారెంట్లు



**న్యూఢిల్లీ:** ఎక్కడో 3,000 కిలోమీటర్ల దూరంలో జరుగుతున్న యుద్ధానికి సంబంధించిన ప్రకంపనలు భారత్‌లోని వంటిళ్లు, వాణిజ్య ఎల్పీజీపై పూర్తిగా ఆధారపడే హోటళ్లు, రెస్టారెంట్లను తాకుతున్నాయి. ఇరాన్ ఘర్షణల ప్రభావం, హార్ముజ్ జలసంధి మూసివేత ప్రభావం వంట గ్యాస్ కొరతకు దారితీసింది. గత కొన్ని రోజులుగా ఎల్పీజీ ఏజెన్సీల వెలుపల ఖాళీ సిలిండర్లతో వినియోగదారులు బారులు తీరి నిలబడిన దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అయితే వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల కొరత వేగంగా దేశంలోని అనేక నగరాలకు విస్తరిస్తున్నది. బెంగళూరు, చెన్నై, ముంబై, కోల్‌కతా, లక్నో తదితర నగరాల్లో వాణిజ్య ఎల్పీజీ కొరత కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు పెద్ద సంఖ్యలో మూతపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం భారత్ తన గృహోపయోగ మిగతా 2లో..



## భీకర దాడులు చేస్తాం..

- ఇరాన్‌కు అమెరికా వార్నింగ్
- ఆ దేశ రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్ వెల్లడి

2 లో..

## హార్ముజ్‌ను స్వాధీనం చేసుకుంటాం

- చమురు రవాణాను అడ్డుకుంటే 20 రెట్లు ఎక్కువ నష్టం కలిగిస్తాం
- భవిష్యత్తులో ఇరాన్ పేరే ఉండదు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక
- అంత సీన్ లేదు..ఇరాన్ స్పందన
- ఒక్క లీటర్ ఆయిల్‌ను కూడా రవాణా కానివ్వబోమని స్పష్టీకరణ



2 లో..



# నేడు కొత్త గవర్నర్ ప్రమాణం

- శివ్ ప్రతాప్ శుక్లాకు స్వాగతం పలికిన ముఖ్యమంత్రి
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో లోక్‌భవన్‌లో ఉదయం 11.30 గంటలకు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 10:** తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. లోక్‌భవన్‌లో ఉదయం 11.30 గంటలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆయనతో ప్రమాణం చేయిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. కాగా మంగళవారం ఉదయం 11.30కు ఢిల్లీ నుంచి వచ్చిన శివ్ ప్రతాప్ శుక్లాకు శంషాబాద్ విమానాశ్రయంలో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.



## చైనా ఎఫ్‌డీఐలపై నిబంధనలు సడలింపు

- జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగింపు
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయం

2 లో..

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది..
- 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాల నిర్వహణ
- 8 కోట్ల మంది తరలివస్తారని అంచనా
- ప్రముఖ ఆలయాలను అనుసంధానిస్తూ పుష్కరాలకు 96 ప్రాంతాల ఎంపిక
- 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా పనులు
- ఈ నెల చివరినాటికి డీపీఆర్‌లు పూర్తి
- పుష్కరాల క్యాబినెట్ సబ్‌కమిటీ తొలి సమావేశంలో వెల్లడించిన మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి, కోమటిరెడ్డి



**హైదరాబాద్, (వవార్త వేదిక సూర్య)-మార్చి 10:** కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు-2027' క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సబ్ కమిటీ తొలి సమావేశంలో సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి మిగతా 2లో..



## ప్రభాకర్ రావుకు రెగ్యులర్ బెయిల్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడికి ఊరట
- కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లవద్దు
- సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీ:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్న ఆయనకు కోర్టు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా ఫోన్ అక్రమ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు 2023 మార్చి 10న పంజాగుట్ట ఎఫ్ఐఆర్ నమోదైన విషయం తెలిసిందే. ఇందులో మిగతా 2లో..



## ప్రపంచ కప్ విజేతలకు బీసీసీఐ భారీ నజరానా..

- రూ.131 కోట్ల ప్రైజ్‌మనీ..
- బీసీసీఐ సెక్రెటరీ దేవ్‌జిత్ సైకియా ప్రకటన

2 లో..

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో

## కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే!

- తెలంగాణలో రెండేళ్లు దాటినా డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఏది?
- ఇది రాజ్యాంగ శూన్యత కాదా?
- రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సమాధానం చెప్పాలి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్



2 లో..

### వచ్చే నెల తెలంగాణలో


# సర్ ప్రారంభం



- రెండు ఓట్లు ఉంటే ఒకటి రద్దు
- 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో కనీసం ఒకటి చూపించాలి
- ఇంటింటికీ రానున్న బీఎల్‌వోలు
- పార్టీల ఏజెంట్లకూ ప్రమేయం
- లోపాలపై అప్పీలుకు అవకాశం
- వివరణ తీసుకున్నాకే పేరు తొలగింపు
- కొత్త ఓటర్ల నమోదు..
- గరిష్ఠంగా 1200 మంది ఉండేలా పోలింగ్ బూత్‌ల హేతుబద్ధీకరణ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 10:** రాష్ట్రంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్- ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభం కానుంది. తొలుత బిహార్‌లో ప్రయోగాత్మకంగా ఎస్ఐఆర్ చేపట్టగా రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించింది. ఏప్రిల్ నెలలో మూడో విడత కింద తెలంగాణతో పాటు మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత పాలిత ప్రాంతాల్లో చేపట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. నాలుగు నెలల వ్యవధిలో మొత్తం ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపులతో సరిపెట్టకుండా ఓటరు మిగతా 2లో..

# గ్యాస్ సంక్షోభం!



(మొదటి పేజీ తరువాయి)

ఎల్పీజీ అవసరంలో 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతున్నది. ఇందులో దాదాపు 85-90 శాతం హోర్ముజ్ జలసంధి మీదుగానే సరఫరా జరగవలసి ఉంటుంది. హోర్ముజ్‌ను ఇరాన్ మూసివేయడంతో దాని ప్రభావం భారత్ ఎల్పీజీ దిగుమతులపై పడుతున్నది. భారత్ ఏటా దాదాపు 3.1 కోట్ల టన్నుల ఎల్పీజీని వినియోగిస్తున్నది. ఇందులో 87 శాతం గృహ రంగంలో గృహాల కోసం ఉపయోగిస్తుండగా మిగిలిన వాటా హోటళ్లు, రెస్టారెంట్లకు వెళుతుంది. పశ్చిమాసియా ఘర్షణలు రెండవ వారంలోకి ప్రవేశించిన నేపథ్యంలో వాణిజ్య సిలిండర్ల సరఫరాలో అంతరాయం ఆతిథ్య రంగంపై ప్రభావం చూపడం మొదలైంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ సహా అనేక రాష్ట్రాల్లో వాణిజ్య ఎల్పీజీ సరఫరాపై తాత్కాలిక నిషేధం అమలులోకి వచ్చింది. ఈ నిషేధంతో అనేక నగరాల్లోని రెస్టారెంట్లు, హోటళ్లు మూతపడగా సరఫరాను పునరుద్ధరించాలంటూ హోటల్ యజమానులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. సరఫరా సంక్షోభం కొనసాగితే మనం తినే మసాలా దోస నుంచి మిరపకాయ బజ్జీ దాకా ఆహార పదార్థాలన్నీ ఖరీదైనవిగా మారిపోయే అవకాశం ఉంది. ఇప్పటికీ చాలా రెస్టారెంట్లలో పీఎన్‌జీ కనెక్షన్లు లేదా విద్యుత్తు వంట వ్యవస్థలు వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేవు.

**ముంబై, బెంగళూరు, కోల్‌కతా, చెన్నైలో హోటళ్ల మూసివేత**

ముంబైలో పరిస్థితి తీవ్రరూపం దాలుస్తున్నది. నగరంలో ఇప్పటికే 20 శాతం హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడినట్లు ముంబై హోటల్స్ అసోసియేషన్ ఆహార్ ప్రకటించింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాలు మెరుగుపడకపోతే వచ్చే రెండు రోజుల్లో 50 శాతం వరకు హోటళ్లు మూతపడవచ్చని ఆహార్ హెచ్చరించింది. దాదర్, అంధేరీ ప్రాంతాల్లోని హోటళ్లు తమ మెనూను తగ్గించివేశాయి. కొన్ని హోటళ్లయితే కొన్ని గంటలు మాత్రమే నడుపుతూ ఎల్పీజీని పొదుపుచేస్తున్నాయి. కర్ణాటకలోని ఐటీ హబ్ బెంగళూరులో పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. వాణిజ్య ఎల్పీజీ అందుబాటులో లేకపోవడంతో చాలా హోటళ్లు వంట కోసం సంప్రదాయ కట్టెల పొయ్యిని ఆశ్రయిస్తుండడం విశేషం. మంగళవారం నుంచి నగరవ్యాప్తంగా హోటళ్లపై ఎల్పీజీ కొరత ప్రభావం కనిపించనున్నట్లు బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ తెలిపింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఎల్పీజీ నిల్వలు పూర్తిగా అడుగంటడంతో అనేక రెస్టారెంట్లు, బేకరీలు మూతపడుతున్నాయి. సోమవారం వరకు వాణిజ్య ఎల్పీజీ సరఫరా కొద్ది మేరకు జరిగిందని, మంగళవారం ఉదయం నుంచి పూర్తిగా నిలిచిపోయిందని హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఈస్టర్న్ ఇండియా తెలిపింది. తమిళనాడు రాజధాని చెన్నైలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. స్టాక్ లేకపోవడంతో ఇప్పటికే వాణిజ్య ఎల్పీజీ పంపిణీదారులు సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపివేశారు. ఫలితంగా అనేక హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ పురీకి రాసిన లేఖలో చెన్నై హోటల్ అసోసియేషన్ తెలిపింది.

**హోర్ముజ్‌ను స్వాధీనం చేసుకుంటాం**

టెహ్రాన్: ఇరాన్ ఏమన్నా అతిగా వ్యవహరించినా, అమెరికా-ఇజ్రాయెల్ లక్ష్యాలపై మరిన్ని దాడులకు దిగినా వ్యూహాత్మకంగా కీలకమైన హోర్ముజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. జలమార్గాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే దానిని సొంతం చేసుకుంటామన్నారు. 'వారు ఏదన్నా చెడుగా వ్యవహరిస్తే ఇరాన్ అంతం అయినట్టే. ఇకపై మీరు ఇరాన్ పేరునే వినబోరు' అని అన్నారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిని తెరిచారని, అందులోకి నౌకలు ప్రవేశించాయని అన్నారు. తర్వాత ఇదే విషయాన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'హోర్ముజ్ జలసంధి మీదుగా చమురు రవాణాను ఇరాన్ అడ్డుకుంటే ఇప్పటివరకు వారు నష్టపోయిన దానికన్నా 20 రెట్లు నష్టం కలిగిస్తాం' అని హెచ్చరించారు. ఇరాన్‌పై యుద్ధం స్వల్పకాలికం కావచ్చునని ట్రంప్ అన్నారు. చమురు సరఫరాలో 20 శాతం ఈ జలసంధి మీదుగానే రవాణా అవుతున్న క్రమంలో ఇరాన్ హెచ్చరికలతో భారీయెత్తున నౌకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ట్రంప్ సీబీఎస్ న్యూస్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'యుద్ధం చాలా వరకు పూర్తయిపోయిందని అనుకుంటున్నాను' అని వ్యాఖ్యానించారు. హోర్ముజ్ జలసంధిపై ట్రంప్ చేసిన హెచ్చరికలను ఇరాన్ బేఖాతరు చేసింది. తమపై దాడులు కొనసాగితే పశ్చిమాసియా నుంచి ఒక్క లీటర్ చమురును కూడా హోర్ముజ్ ద్వారా రవాణా కానీయబోమని హెచ్చరించింది. ట్రంప్ హెచ్చరికలు జారీ చేసిన కొన్ని గంటలకే ఇరాన్ విదేశాంగ శాఖ స్పందిస్తూ హోర్ముజ్ జలసంధి ద్వారా వెళ్లే చమురు ట్యాంకర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగినంత కాలం చమురు రవాణాను హోర్ముజ్ మీదుగా అనుమతించబోమని మంగళవారం ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) స్పష్టం చేసింది.



**యుద్ధం ఎప్పుడు ముగించాలో నిర్ణయించేది మేమే: ఇరాన్**

అమెరికా-ఇజ్రాయెల్‌తో యుద్ధం ఎప్పుడు ముగించాలో నిర్ణయించేది ఇరానే తప్ప అమెరికా ఎంతమాత్రం కాదని ఐఆర్‌జీసీ తెగేసి చెప్పింది. ఇరాన్ సంక్షోభం త్వరలోనే ముగుస్తుందని ట్రంప్ చేసిన ప్రకటనపై వారు తీవ్రంగా స్పందించారు. 'అమెరికన్, ఇజ్రాయెల్ లక్ష్యాలపై చర్యలు ఎప్పుడు ఆగిపోవాలో నిర్ణయించేది మేమే. ఈ ప్రాంతం సమీకరణలు, భవిష్యత్ స్థితి ఇప్పుడు టెహ్రాన్ దళాల చేతుల్లో ఉంది. అమెరికా దళాలు ఎట్టి పరిస్థితుల్లో యుద్ధానికి అంతం పలకలేవు' అని ఐఆర్‌జీసీ స్పష్టంచేసింది.

**భీకర దాడులు చేస్తాం..**

వాషింగ్టన్: ఇరాన్‌కు అమెరికా తాజాగా మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం ఇరాన్‌పై అత్యంత తీవ్రమైన దాడులను చేయనున్నట్టు ఆ దేశ రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇరాన్‌పై మరిన్ని ఫైటర్లు, మరిన్ని బాంబర్లు, మరిన్ని దాడులు చేస్తాం. ఇంటెలిజెన్స్ గతంలో కన్నా బాగా మెరుగైంది' అని హెగ్సేత్ పేర్కొన్నట్టు బీబీసీ వెల్లడించింది. వారిని బలహీనపర్చడంతో గత 24 గంటల్లో ఇరాన్ అతి తక్కువ సంఖ్యలో క్షిపణులను ప్రయోగించిందని తెలిపారు. అమెరికా నిర్ణయాత్మక విజయం వైపు ఉందని, ట్రంప్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సిద్ధంగా ఉందని హెగ్సేత్ పేర్కొన్నారు.



# ప్రభాకర్ రావుకు రెగ్యులర్ బెయిల్

(మొదటి పేజీ తరువాయి)

అప్పట్లో ఎస్ఐబీకి నేతృత్వం వహించిన ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేశారు. ఇంతలోనే ఆయన అమెరికా వెళ్లిపోయారు. ఆయన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నించింది. అయితే, ముందస్తు బెయిల్ ఇస్తేనే తిరిగి వస్తానని ప్రభాకర్ రావు హైకోర్టును ఆశ్రయించారు. అందుకు హైకోర్టు తిరస్కరించింది. ఆ తీర్పును గత ఏడాది మే 9న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పించడంతో స్వదేశానికి తిరిగి వచ్చారు. తెలంగాణ ప్రభుత్వం, దర్యాప్తు సంస్థల విజ్ఞప్తి మేరకు డిసెంబరు 11న ప్రభాకర్ రావు కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. ఆ పిటిషన్ మరోసారి మంగళవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఇరు వర్గాల వాదనల తర్వాత ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభాకర్ రావు పాటిస్తున్నారని, విచారణకు పూర్తిగా సహకరిస్తున్నారని ఆయన తరఫున సీనియర్ న్యాయవాదులు రంజిత్ కుమార్, దామా శేషాద్రినాయుడు తమ వాదనలు వినిపించారు. కస్టోడియల్ విచారణ సైతం ముగిసిందని తెలిపారు. గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణకు పూర్తిస్థాయిలో ప్రభాకర్ రావు కట్టుబడి ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తన వాదనలు వినిపిస్తూ.. విచారణకు ఈ కేసు అర్హమా కాదా అనే అంశంపై నిర్ణయాన్ని ఇప్పటికిప్పుడు తేల్చకుండా పెండింగ్‌లో ఉంచాలని కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మధ్యంతర రక్షణనే కొనసాగించాలని, రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయవద్దని విన్నవించారు. అయితే, ధర్మాసనం పిటిషనర్ తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ప్రభాకర్ రావుకు బెయిల్ మంజూరు చేసింది.

**షరతులు ఉల్లంఘిస్తే బెయిల్ రద్దే**

సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించరాదని ప్రభాకర్ రావును ధర్మాసనం ఆదేశించింది. తదుపరి దర్యాప్తునకు, ట్రయల్ కోర్టులో జరిగే విచారణ ప్రక్రియకు పూర్తిగా సహకరించాలని నిర్దేశించింది. ట్రయల్ కోర్టు ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని షరతు విధించింది. కోర్టు నిబంధనల్లో ఏ ఒక్క దానిని ఉల్లంఘించినా బెయిల్ తక్షణమే రద్దవుతుందని హెచ్చరించింది.

# చైనా ఎఫ్‌డీఐలపై నిబంధనలు సడలింపు

న్యూఢిల్లీ: భారతదేశంతో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై (ఎఫ్‌డీఐ) కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా సహా ఇతర సరిహద్దు దేశాల ఎఫ్‌డీఐలపై నిబంధనలను సరళతరం చేసింది. ఇప్పటివరకు ఉన్న 'ముందస్తు అనుమతి' నిబంధనను తొలగించింది. ఈ మేర కు ప్రధాని మోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తమిళనాడులోని మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించే ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. అలాగే దేశంలో అన్ని గ్రామాలకు నల్లా కనెక్షన్ అందించటం కోసం ప్రారంభించిన 'జల్ జీవన్ మిషన్' గడువును కేంద్రం డిసెంబర్ 2028 వరకు పొడిగించింది.

# ఏప్రిల్ 2, 3 తేదీల్లో అంతర్జాతీయ వస్త్ర సదస్సు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 10:

తెలంగాణను అంతర్జాతీయ వస్త్ర, దుస్తుల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏప్రిల్ 2, 3 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 13వ ఏసియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ పోస్టర్‌ను రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సదస్సుకు దేశీయ, అంతర్జాతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, నిపుణులు వస్తారని, తెలంగాణలో టెక్స్‌టైల్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఈ సందర్భంగా మంత్రులు తెలిపారు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. పుష్కరాల నిర్వహణ తేదీలు, సంబంధిత శాఖల సన్నద్ధత, భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు, 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలను నిర్వహించాలని పండితులు నిర్ణయించారన్నారు. సుమారు 8 కోట్ల మంది భక్తులు ఈ పుష్కరాలకు వచ్చే అవకాశముందని, గోదావరి ప్రవహించే జిల్లాల్లో ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ఎంపిక చేశామని తెలిపారు. ఆయా చోట్ల ఘాట్లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వేగంగా పనుల్ని ప్రారంభించాలన్నారు.



# వచ్చే నెల రాష్ట్రంలో సర్ ప్రక్రియ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

జాబితాలను, ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించడం 'సర్' ప్రత్యేకత. అనర్హుల (మరణించిన వారు, విదేశీయులు) పేర్లను తొలగించడంతోపాటు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నవతరం పేర్లను నమోదు చేసుకునేందుకు దీని ద్వారా అవకాశం కలిగింది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1000-1200 మంది ఓటర్లు ఉండేలా చూ'స్తారు. ఇంటింటికి వెళ్లి వారి వివరాలను సేకరించేందుకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ) ఉంటారు. బీఎల్ఓ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడంతోపాటు వారి అర్హతను నిర్ణయించేందుకు తగిన పత్రాలను పరిశీలిస్తారు. తొలుత పేర్ల నమోదుకు సంబంధించి ఓటర్ల నుంచి ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకుంటారు. వాటి ఆధారంగా ముసాయి దా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాలో లేని పేర్లు (మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు) వివరాలను ప్రత్యేకం గా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉంచడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ముసాయిదాపై వచ్చే అభ్యంతరాలను ఈఆర్ఓ (ఎన్నికల న మోదు అధికారి) స్థాయి అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. విచారణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఒకవేళ అధికారుల నిర్ణయంపై సంతృప్తి చెందకపోతే జిల్లా కలెక్టర్, సీఈఓకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 ఇవ్వడం, డిక్లరేషన్ ఫారాలను సేకరించడం. ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో ఓటర్లకు సహాయం చేయడం, వాటిని సంబంధిత ఈఆర్ఓ/ఏఈఆర్ఓలకు సమర్పించడం వంటివి బీఎల్ఓ విధులుగా ఉన్నాయి. ఈ లెక్కన వారు ప్రతి ఓటరు ఇంటిని కనీసం నాలుగుసార్లు సందర్శించాల్సి ఉంటుంది. జాబితా సవరణలో రాజకీయ పార్టీలనూ భాగస్వామ్యం చేశారు. గుర్తింపు పొందిన పా ర్టీల ఏజెంట్లు రోజుకు 50 ఫారాల వరకు ఓటర్ల నుంచి సకరించి బీఎల్ఓలకు అందజేయాల్సి ఉంటుంది.

**12 రకాల గుర్తింపు పత్రాలు**

బీఎల్ఓలు ఇంటింటి సర్వేకు వచ్చినప్పుడు గుర్తింపు కోసం 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఒక దాన్నయినా సమర్పించాల్సి ఉంటుంది. అధికారులకు అనుమానాలు వచ్చినప్పుడు మరికొన్ని పత్రాలను చూపించాలని అడిగే అవకాశం ఉంది. ఉద్యోగుల గుర్తింపు కార్డు - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన ఉద్యోగులు, రిటైర్ అయిన వారికి ఇచ్చే అధికారిక గుర్తింపు కార్డు. పౌరసత్వ రుజువు పత్రం, జనన ధ్రువీకరణ పత్రం, విద్యార్హత ధ్రువీకరణ పత్రం, శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం, అటవీ హక్కు పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్, కుటుంబ రిజిస్టర్, భూమి/ఇంటి కేటాయింపు పత్రం, ఆధార్ కార్డు వంటివాటిని పరిగణనలోకి తీసుకుంటారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలను ఖూనీ చేయడంలో

# కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 10:

తెలంగాణలో రెండేళ్లు దాటినా డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఏది? ఇది రాజ్యాంగ శూన్యత కాదా?రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాజ్యాంగం గురించి గొప్పలు చెబుతూ రాష్ట్రాల్లో మాత్రం అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్ పార్టీ తీరును హరీశ్ రావు తప్పుపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను కించపరడం, అగౌరపరచడంలో కాంగ్రెస్, బీజేపీలు ఒకే నాణేనికి ఉన్న రెండు ముఖాలని ఆయన అభివర్ణించారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పోస్టును ఏడేళ్లుగా ఖాళీగా ఉంచడాన్ని రాజ్యాంగ శూన్యత అని పీఏసీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ అనడం హాస్యాస్పదంగా ఉందని హరీశ్ రావు అన్నారు. వేణుగోపాల్ చెప్పిన మాటలు నిజమే కావచ్చు, కానీ అదే సూత్రం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వర్తించదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నరేళ్లు కావొస్తున్నా.. అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ పోస్టును ఎందుకు భర్తీ చేయడం లేదని ఆయన నిలదీశారు. ఢిల్లీలో రాజ్యాంగాన్ని పరిరక్షించాలని గొంతు చించుకునే కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీలు తెలంగాణలో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనపై ఏం సమాధానం చెబుతారు? ఇది రాజ్యాంగ శూన్యత కాదా? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగ విలువల గురించి ఢిల్లీలో నీతులు చెప్పే కాంగ్రెస్, తన రాజకీయ అవసరాల కోసం రాష్ట్రాల్లో వ్యవస్థలను ఖూనీ చేస్తోందని హరీశ్ రావు మండిపడ్డారు. బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలనే కాంగ్రెస్ కూడా తెలంగాణలో రిపీట్ చేస్తోందని, ఈ రెండు పార్టీలు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడంలో పోటీ పడుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. తమకు అనుకూలంగా ఉన్నప్పుడు ఒక మాట.. లేనప్పుడు మరో మాట మాట్లాడటం కాంగ్రెస్ నైజమని ఆయన పేర్కొన్నారు. ఈ దొంగ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారన్నారని, అధికార దాహంతో ఈ రెండు పార్టీలు రాజ్యాంగాన్ని అగౌరవపరచడం అత్యంత సిగ్గుచేటని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, రాజ్యాంగబద్ధమైన పదవులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# ప్రపంచ కప్ విజేతలకు బీసీసీఐ భారీ నజరానా..

- రూ.131 కోట్ల ప్రైజ్‌మనీ..
- బీసీసీఐ సెక్రెటరీ దేవ్‌జిత్ సైకియా ప్రకటన

న్యూఢిల్లీ: టీ20 వరల్డ్ కప్ 2026 ట్రోఫీ గెలిచిన భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. గత రికార్డులను తిరగరాస్తూ ఏకంగా రూ.131 కోట్ల ప్రైజ్‌మనీ ప్రకటించింది. ఇది ఇప్పటివరకు వరల్డ్ కప్ విజేతలైన భారత జట్టుకు ఇచ్చిన అత్యధిక నజరానా. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రెటరీ దేవ్‌జిత్ సైకియా మంగళవారం వెల్లడించారు. గతంలో 2024లో రోహిత్ శర్మ నాయకత్వంలో భారత జట్టు టీ20 వరల్డ్ కప్ గెలిచిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ జట్టుకు రూ.125 కోట్ల ప్రైజ్‌మనీ అందించగా, ఇప్పుడు అంతకంటే ఎక్కువగా బహుమతి ప్రకటించింది బీసీసీఐ. రూ.6 కోట్లు పెంచి రూ.131 కోట్లను బహుమతిగా ఇవ్వనుంది. ఇక టోర్నీలో విజేతగా నిలిచిన జట్టుకు అందించే ప్రైజ్‌మనీగా ఇండియాకు ఐసీసీ నుంచి రూ.27.48 కోట్లు దక్కిన సంగతి తెలిసిందే. రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు రూ.14.65 కోట్లు అందాయి. బీసీసీఐ ప్రకటించిన రూ.131 కోట్లను జట్టులోని 15 మంది సభ్యులకు అందజేస్తారు. అలాగే కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్‌కు కూడా ఇందులో వాటా ఉంటుంది. ఈ నగదు బహుమతికి సంబంధించిన బ్రేక్‌డౌన్‌ను బీసీసీఐ అధికారికంగా వెల్లడించదు. కానీ, అత్యధిక అమౌంట్ ఆటగాళ్లకు సమంగా అందుతుంది. ఆ తర్వాత కోచింగ్ స్టాఫ్‌కు దక్కుతుంది. చివరగా సపోర్టింగ్ స్టాఫ్‌కు అందజేస్తారు. వీరికి ఎంత ఇవ్వాలి అనేది బీసీసీఐ పెద్దలు నిర్ణయిస్తారు. ఇక కెప్టెన్ సూర్య కుమార్‌కు అందరికంటే ఎక్కువగా భారీగా ప్రోత్సాహం అందుతుంది. ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచులో న్యూజిలాండ్‌పై ఇండియా భారీ విజయం సాధించింది. అందులోనూ సొంతగడ్డపై ఇలా తొలిసారి టోర్నీ గెలిచింది. దీంతో దేశవ్యాప్తంగా జట్టుపై ప్రశంసల వర్షం కురుస్తోంది.







# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్‌గా నిలవాలి

- ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి గ్రామస్తులంతా కృషి చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- కట్టకొమ్ము తండా గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 10 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండాలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి,తండాలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు సూచించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కట్టాకొమ్ము తండా రోల్ మోడల్ గా నిలవాలని పిలుపునిచ్చారు. తండా పరిసరాల పరిశుభ్రతతో పాటు తండా సమస్యల పరిష్కారానికి అధికారులు, గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించడం జరిగింది. దేవరకొండ పట్టణంలో పార్కు ఏర్పాటు చేయడం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు,ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ దొంగతనం కేసులో అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**సీసీటీవీ కెమెరాల సహాయంతో కేసు ఛేదించిన నల్లగొండ 1 టౌన్ పోలీసులు**

**రూ.1,77,000 నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం**

**వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి**

**నల్గొండ టౌన్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)**
నల్గొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిర్యాలగూడ రోడ్‌లో ఉన్న మహాలక్ష్మి వైన్ షాప్‌లో జరిగిన దొంగతనం కేసును ఛేదించి, అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు నల్గొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. నిందితుడి వద్ద నుండి రూ.1,77,000 నగదు మరియు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆధ్వర్యంలో "నేను సైతం" కార్యక్రమం ద్వారా వ్యాపార సంస్థలు, షాపులు మరియు వార్డులలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారస్తులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా పలుమార్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత సంవత్సరంలో



డిసెంబర్ 7.2025 రాత్రి నల్గొండ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో గల మహాలక్ష్మి వైన్ షాప్‌లో గుర్తు తెలియని వ్యక్తి సుమారు రూ.5 లక్షలకు పైగా నగదు దోచుకెళ్లినట్లు షాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. రాజశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా వైన్ షాప్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించగా, గతంలో పలు వైన్ షాపుల్లో దొంగతనాలు చేసిన అంతరాష్ట్ర నేరస్థుడు కుమ్మరి నర్సింహా రావు అని గుర్తించారు. వెంటనే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరాం రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఈ రోజు ఉదయం దేవరకొండ రోడ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, నల్గొండ పట్టణంలోని మూడు వైన్ షాపుల్లో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం అతడి వద్ద నుండి మహాలక్ష్మి వైన్ షాప్ దొంగతనానికి సంబంధించిన రూ.1,77,000 నగదు మరియు ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

**నిందితుడి వివరాలు :**
కుమ్మరి నర్సింహా రావు (35), తండ్రి అంజయ్య, కులం కుమ్మరి, వృత్తి కుక్ మాస్టర్. స్వస్థలం సయ్యద్ మల్కాపూర్ గ్రామం, పరిగి మండలం, వికారాబాద్ జిల్లా. ప్రస్తుతం మచ్చయపాలెం గ్రామం, బెల్లంకొండ మండలం, గుంటూరు జిల్లా నివాసి. నిందితుడు గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో దొంగతనాలు చేస్తే పోలీసులు గుర్తించే అవకాశం ఉందని భావించి తెలంగాణ రాష్ట్రంలో దొంగతనాలు చేయడం ప్రారంభించినట్లు తెలిపాడు. ఈ కేసును ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఏ. రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సతీష్, లచ్చిరెడ్డి, వెంకటనారాయణ మరియు సిబ్బంది అంజయ్య, రబ్బానీ శ్రీను లను డీఎస్పీ కె. శివరాం రెడ్డి అభినందించారు.

## తూటిపల్లి వెంకటయ్య మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ మార్చి 10 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన తూటిపల్లి వెంకటయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ముదిగొండ గ్రామంలో వెంకటయ్య మృతి దేహానికి పూల



మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, జైహింద్ రెడ్డి, రేపాని ఇద్దయ్య, ఉప సర్పంచ్ బోదసు రాములు, రేపాని సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**నల్లగొండ బ్యూరో, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)**
సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు జయంతి అధికారికంగా నిర్వహించడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మహిళలకు 33 శాతం సబ్ కోట ఇవ్వాలని నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేసారు. మహిళలకు విద్య పూర్తిగా నిషేధించిన రోజుల్లోనే తన భర్త జ్యోతిరావు పూలే వద్ద విద్యాబుద్ధులు నేర్చుకుని 52 పాఠశాలలు నెలకొల్పి మహిళలను విద్యాబుద్ధులు నేర్పించి చైతన్యం చేసిన గొప్ప నాయకురాలు సావిత్రిబాయి పూలే ఆమె విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టి 29 రాష్ట్రాల్లో అసెంబ్లీలో విగ్రహాన్ని పెట్టి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పుట్ట వెంకన్నగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, సూర ముత్యాలు, జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్, వీరమల్లు భాస్కర్ గౌడ్, అంజిబాబు, నరసింహ సత్యనారాయణ, గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి

**దేవరకొండ మార్చ్ 10 (వార్త వేదిక సూర్య):**
అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి చదువుల తల్లి మహిళా తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి 129 వ వర్ధంతి దేవరకొండ స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో వారు నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిరిజ నగర్ తండా గ్రామ పెద్దలు నేనావత్ లక్ష్మణ్ నాయక్ ఉపసర్పంచ్ శరావత్ బాలు నాయక్ హాజరైనారు వారికి శాలువాతో ఘన సన్మానం చేసినారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు పునాదివేసి సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయురాలు సమాజంలో సమానత్వం కోసం జీవితాంతం పోరాడినారు మహిళల అభ్యుదయం కోసం శ్రమించి విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహోన్నత మూర్తి స్త్రీల అభివృద్ధికి వారి హక్కుల కోసం కృషి చేసిన తొలితారం మహిళ ఉద్యమ కారులు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో బడుగు బలహీన ప్రజలకు దళిత గిరిజన మహిళలకు అగ్రవర్ణాల పేద మహిళలకు విద్యను అందించినట సంఘసంస్కర్త ఆ మహనీయురాలును మనం స్మరించుకుంటూ మహిళలంతా ఆమె బాటలో నడుస్తూ మరింత ముందుకు సాగాలని కోరినారు సావిత్రిబాయి పూలే ఆశయాల కోసం ప్రతి ఒక్కరు



పాటుపడి అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చందంపేట మండల అధ్యక్షులు నాగిళ్ల వెంకటయ్య బీఎస్పీ నల్గొండ జిల్లా ఈసీ మెంబర్ జుట్టు సతీష్ బహుజన తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ నూతన డిటిడిఓ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సక్రు నాయక్



**నల్లగొండ బ్యూరో, మార్చి 10 (వార్తా వేదిక సూర్య )**
నూతనంగా నల్లగొండ జిల్లా (గిరిజన సంక్షేమ శాఖ) డిటిడిఓ గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ సక్రు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పార్థసారధి, డివి నాయక్ , మహేశ్,అతిక్, అమర్ సింగ్, పండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' అమలుపై సన్నాహక సమావేశం

**నల్గొండ టౌన్, మార్చి 10 (వార్త వేదిక సూర్య):**
నకిరేకల్ పట్టణంలోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" అమలు పై సన్నాహక సమావేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ , జిల్లా స్థాయి అధికారులు, మున్సిపాలిటీ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత సమర్థంగా చేరవేయడానికి 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ పథకాలను అందిస్తున్నదని వివరించారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో ప్రతి శాఖకు ప్రత్యేకంగా రోజులు కేటాయించి ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. సంకల్పంతో పని చేస్తే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతుందని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నకిరేకల్ నియోజకవర్గంలో గంజాయి సమస్య ఎక్కువగా ఉండేదని, ఇప్పటికే చాలా వరకు కట్టడి చేశామని తెలిపారు. యువత తప్పుదారిలో పడకుండా అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఇక అభివృద్ధి కార్యక్రమాల విషయానికి వస్తే, నకిరేకల్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించనున్నామని, అలాగే చిట్యాల పట్టణంలో 30 పడకల ఆసుపత్రి, రామన్నపేటలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతామని వెల్లడించారు. రేషన్ కార్డు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి తప్పకుండా కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కేటాయిస్తామని అన్నారు. నకిరేకల్ పట్టణ భద్రత దృష్ట్యా తన నిధుల నుంచి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.30 లక్షలు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.



# ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 100 సంవత్సరాల పూర్తి శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



**దేవరకొండ మార్చ్ 10 (వార్త సూర్యా వేదిక):**
ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ఎంకన్న భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర మహాసభ 99వ సంవత్సరము పూర్తి చేసుకుని వందోవ సంవత్సరములో అడుగు పెడుతున్న సందర్భంలో మార్చి 15న హైదరాబాదులోని శాంతి చక్ర హాల్ లో జరుగు మహాసభను జయప్రదం చేయడ కొరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల మండల జిల్లా వ్యాప్తంగా దళ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని 99 వ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న పిలుపునిచ్చారు, దేవరకొండ నియోజకవర్గం లోని ఐ.బి బిల్లింగ్ హాల్లో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ దళ్ మహాసభ గోడపత్రికను దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు యన్.టి. పీఏ పల్లి మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ. అడ్వకేట్స్. నక్క వెంకటేష్. జిల్లా.మహిళా అధ్యక్షురాలు శోభారాణి . గుండమల్ల యాదగిరి,తో కలిసి కరపత్రిక విడుదల చేశారు వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయానా ఈ సంస్థని స్థాపించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరములో చేరబోతున్న సందర్భంలో హైదరాబాద్ నగరం నడి బడ్డున శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరమని బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఈ సంస్థని అన్ని గ్రామాలలోకి తీసుకెళ్లి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో . మాజీ నియోజకవర్గ కన్వీనర్ వస్కుల రాజ్ కుమార్ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ వివేకానంద సేవ సంగం చింతపల్లి అధ్యక్షులు వరాల పెదరామచంద్రం ముత్తు. వెంకటయ్య ఇతర.దళ్ సభ్యులు సంఘం కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా నల్గొండ ఎస్పీఆర్‌లో ఫేర్‌వెల్ వేడుక



**నల్గొండ టౌన్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)**
నల్గొండలోని హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ ఫేర్‌వెల్ కార్యక్రమం భావోద్వేగాలతో, ఆనందంతో నిండిపోయింది. విద్యార్థులు తమ స్కూల్ జీవితంలోని చివరి రోజును స్నేహితులతో, ఉపాధ్యాయులతో కలిసి స్మరించుకుంటూ ప్రత్యేకంగా గడిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రామ్ రెడ్డి, డైరెక్టర్ వర ప్రసాద్, ప్రిన్సిపల్ ఆంథోని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్న అవకాశాల గురించి మాట్లాడి, జీవితంలో క్రమశిక్షణ, కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో వివరించారు. కరస్పాండెంట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న విలువలు వారి భవిష్యత్తు విజయాలకు పునాది అవుతాయని తెలిపారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా తమ పాఠశాల పేరు ప్రతిష్ఠలు నిలబెట్టాలని కోరారు. డైరెక్టర్ వర ప్రసాద్ మాట్లాడుతూ, స్కూల్‌లో గడిపిన రోజులు జీవితంలో మధురమైన జ్ఞాపకాలు అవుతాయని చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని ముందుకు సాగితే తప్పకుండా ఉన్నత స్థానాలను చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ ఆంథోని విద్యార్థులను అభినందిస్తూ, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. స్కూల్ టీచర్లు ఎప్పటికీ మీకు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ విద్యార్థులకు ఒక ప్రత్యేకమైన జ్ఞాపికను అందించింది. ప్రతి క్లాస్‌కు సంబంధించిన గ్రూప్ ఫోటోను గిఫ్ట్‌గా అందజేసి విద్యార్థులకు స్మరణీయంగా నిలిపింది. తమ స్నేహితులతో కలిసి తీసుకున్న ఆ ఫోటోను చూసి విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఫేర్‌వెల్ కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, నృత్యాలు మరియు సరదా కార్యక్రమాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. కొంతమంది విద్యార్థులు భావోద్వేగానికి లోనై పాఠశాలలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు.చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రూప్ ఫోటోలు దిగుతూ ఈ వేడుకను సంతోషంగా ముగించారు. ఈ ఫేర్‌వెల్ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయమైన జ్ఞాపకంగా నిలిచింది.

## సావిత్రిబాయి పూలే నేటి తరానికి మార్గదర్శకం



**నల్లగొండ బ్యూరో, మార్చి 10 (వార్తా వేదిక సూర్య )**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో క్లాక్ టవర్ సెంటర్‌లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం పారటి శంకర్ లు మాట్లాడుతూ..1831 జనవరి 3 న మహారాష్ట్ర సతారా జిల్లా నయాగావ్‌లో జన్మించిన ఆమె, భర్త జ్యోతిరావు పూలేతో కలిసి 1848 లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు. మహిళా విద్య, సమానత్వం, కుల వివక్ష తొలగింపు కోసం జీవితాంతం పోరాడిన ఆమె 1897 మార్చి 10 న మరణించారు. సావిత్రిబాయి పూలే అజ్ఞానం, వివక్షలను ఎదిరించి మహిళలకు విద్యా హక్కు కల్పించారని, 'కావ్యపూలే', 'సత్యశోధక సమాజం' ద్వారా సామాజిక సంస్కరణలకు దోహదపడ్డారని స్మరించారు. ఆమె ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ డి వై ఎఫ్ ఐ నాయకులు బిక్షం, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ కుంచం కావ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, రియాజ్, మహేష్, తరుణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నల్లగొండ బ్యూరో, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)**

యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం తిప్పర్తి మండలం మల్లె పల్లి వారి గూడెం బ్రిటానియా బాప్టిస్ట్ చర్చిలో మంగళవారం జరిగింది. ఈ జనరల్ బాడీ లో ఎలక్షన్స్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్ గా దాసరి ప్రీతి ప్రశాంత్ కుమార్, అధ్యక్షులుగా రెవరెండ్ డాక్టర్ కత్తి డేవిడ్ రాజు, గౌరవ అధ్యక్షులుగా రెవరెండ్ డాక్టర్ ఎం యేసయ్య, జనరల్ సెక్రెటరీగా రెవరెండ్ ఎస్.కె జాన్ బాబు, ఉపాధ్యక్షులుగా రెవరెండ్ ఎన్. గిడియాన్, పి సైమన్, డాక్టర్ పి రాజ్ కుమార్, ట్రెజరర్ గా సిహెచ్ ఏసుదాసు, అసిస్టెంట్ ట్రెజరర్ గా సిహెచ్ జాన్, జాయింట్ సెక్రటరీగా ఆర్ తి మొతి, సెక్రటరీగా వై యేసు రత్నం, అసిస్టెంట్ సెక్రటరీగా పాస్టర్ సామ్యూల్, ఉమెన్స్ కమిటీ అధ్యక్షురాలుగా కె సలోమియా, జనరల్ సెక్రెటరీ జోష్నా పాల్రాజు, చీఫ్ అడ్వైజర్ గా ప్రీతి ప్రశాంత్, ట్రెజరర్ గా కె దేబోరా, ఉపాధ్యక్షులుగా సీమన్, జాయింట్ సెక్రటరీగా కృపాజ్యోతి ఎన్నికయ్యారు. రాబోయే నాలుగు సంవత్సరాలు వరకు ఈ కార్యవర్గం ఉంటుందని తెలిపారు. సుమారు 60 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్‌పల్లిలో శ్రీ బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట ఉత్సవాలు 13 నుంచి 15 వరకు

**బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలకు ముఖ్య అతిథిగా కార్తీక్ రెడ్డికి ఆహ్వానం**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**

మైలార్ దేవ్‌పల్లి ప్రాంతంలో శ్రీ బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 13, 14 మరియు 15 తేదీలలో భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సర పాల్గున శుద్ధ దశమి, ఏకాదశి సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 13 మార్చి (శుక్రవారం): ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురారోపణం, నవగ్రహ, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాధి మండల పూజలు, యంత్రాలకు అభిషేకం, అగ్నిప్రతిష్ఠ, లక్ష్మీ గణపతి హోమం, ధాన్య, ఫల, పుష్ప అధివాసాలు, మంగళహారతి తదితర పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు ప్రగతి భవన్ ఎదుట మరియు సారధి యువజన సంఘం సమీపంలోని ప్రతిష్ట స్థలం నుంచి శ్రీ బొడ్రాయి ఊరేగింపు ప్రారంభమై వినాయక నగర్, దుర్గానగర్, ప్రగతి కాలనీ మీదుగా మైలార్ దేవ్‌పల్లి వరకు వెళ్లి తిరిగి ప్రతిష్ట స్థలానికి చేరుతుంది. 14 మార్చి (శనివారం): ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, శ్రీ బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ, బలిదానం, పూర్ణాహుతి, ఆశీర్వచనం, పండిత సన్మానం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. 15 మార్చి (ఆదివారం): గ్రామస్తులందరూ ఉదయం తమ ఇళ్లలో ఒడిబియ్యం పోసుకుని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భోనాలు సమర్పిం చనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిను ఆహ్వానిస్తూ దేవాలయం కమిటీ సభ్యులు ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలను తులసి భానుమూర్తి శర్మ, ప్రవీణ్ కుమార్ కులకర్ణి, చంద్రకాంత్ మహరాజ్, ఆలంపల్లి శ్రీనివాసరావు పురోహితులు, రామ పూర్ణానంద శర్మ ఆధ్వర్యంలో దేవాలయం కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అనుమతి లేని పాఠశాలల్లో చేరితే పిల్లల భవిష్యత్తుకే ప్రమాదం!

**రాజేంద్రనగర్ మండల విద్యాశాఖాధికారి శంకర్ రాథోడ్ హెచ్చరిక**

**సీబీఎస్ఈ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్న పాఠశాలల జాబితా విడుదల**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ మండల పరిధిలో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో హెచ్చరించారు. కొన్ని విద్యాసంస్థలు తప్పుడు ప్రచారంతో తల్లిదండ్రులను మోసం చేస్తూ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రెజోనెన్స్ స్కూల్, శ్రీవిద్య స్కూల్, షైన్ ఇస్లామిక్ స్కూల్, మరియు ఇన్‌సైట్ ఇంటర్నేషనల్ స్కూల్ వంటి సంస్థలు సరైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. మరికొన్ని పాఠశాలలు తమకు సీబీఎస్ఈ గుర్తింపు ఉందని, ఆ పాఠ్యప్రణాళికను అమలు చేస్తున్నామని తప్పుడు సమాచారం ఇస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తేలింది. అధికారికంగా కేవలం 12 పాఠశాలలకే గుర్తింపురాజేంద్రన గర్ మండలంలో ప్రస్తుతం కేవలం 12 పాఠశాలలకు మాత్రమే సీబీఎస్ఈ గుర్తింపు ఉందని, మిగిలిన పాఠశాలలన్నీ రాష్ట్ర పాఠ్యప్రణాళిక ఎస్ ఎస్ సి ప్రకారమే నడవాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి విలువైన విద్యా సంవత్సరాన్ని నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. విద్యాశాఖ విడుదల చేసిన అధికారిక జాబితా ప్రకారం.. భారతి విద్యా భవన్స్ విద్యాశ్రమ్, ఒలివ్‌మౌంట్ గ్లోబల్ స్కూల్, మహేష్ విద్యా భవన్, బ్రిగేడ్ పబ్లిక్ స్కూల్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎడిఫై వరల్డ్ స్కూల్, లోటస్ నేషనల్ స్కూల్, గేట్‌వే ఇంటర్నేషనల్ స్కూల్, సొలిటైర్ గ్లోబల్ స్కూల్ (ఉప్పర్‌పల్లి ఓ కాటేదాన్), గ్రీన్విచ్ అకాడమీ (కేంబ్రిడ్జ్), మరియు కేంద్రీయ విద్యాలయాలకు మాత్రమే తగిన గుర్తింపు ఉంది.తల్లిదండ్రులు ప్రవేశాలు తీసుకునే ముందు పాఠశాల గుర్తింపు పత్రాలను సరిచూసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల సమాచారాన్ని విద్యాశాఖకు అందజేయాలని ఎంఈఓ కోరారు.









# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- సామాజికంగా, ఆర్థికంగా మహిళలు ఎదిగినప్పుడే సమాజం బాగుంటుంది
- మహిళలకు అవకాశం ఇస్తే ఏ రంగంలో అయినా రాణిస్తారు
- విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారు
- కాకతీయ రాజులను ఎదిరించిన సమ్మక్క సారలమ్మలే మనకు స్ఫూర్తి
- భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మే మనకు ఆదర్శం
- మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది
- కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం
- నేనావత్ బాలు నాయక్






**దేవరకొండ, మార్చి 10 (వార్త వేదిక సూర్య):**

దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సతీసమేతంగా కలిసి పాల్గొని, రిటైర్డ్ మహిళా ఉద్యోగుల ను శాలువాతో సత్కారించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న బాలు నాయక్ ఏ దేశంలో అయితే మహిళలకు సమానత్వం, సాధికారత లభిస్తుందో ఆ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని రిటైర్డ్ ఉద్యోగుల మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏ సమాజంలో అయితే మహిళలు సామజికంగా, ఆర్థికంగా ముందడుగు వేస్తారో ఆ సమాజం అభివృద్ధి చెందుంతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలను గౌరవించాలని అనేక పోరాటాలు జరిగాయాని తెలిపారు. మన దేశంలో సావిత్రి భాయి పూలె, రాష్ట్రంలో దుర్గా భాయ్ దేశ్ ముఖ్ వంటి వారు మహిళలు బాలికల విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని వెల్లడించారు. కాకతీయ రాజులకు ఎదురు తిరిగిన వీరవనితలు సమ్మక్క, సారలమ్మ లను స్ఫూర్తిగా తీసుకోవాలని, తన భూమిని కాపాడుకోవడం కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలకు అవకాశం ఇస్తే ఏదైనా సాధిస్తారని అన్నారు. మహిళా సాధికారతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని తెలిపారు. రాష్ట్రంలో అమలయ్యే అన్ని సంక్షేమ పథకాలు మహిళల పేరుమీదనే ఉన్నాయని అన్నారు. మహిళా సంక్షేమని ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి వంటి అనేక పథకాలు అందిస్తుందని వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులు, సోలార్ యూనిట్లు, పౌల్ట్రీ ఫామ్‌లు, ఇతర చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, విద్యా, ఉద్యోగ రంగాలలో ఆడపిల్లలే ముందు వరుసలో నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు పారిశ్రామికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగుల అధ్యక్షులు టీ.నర్సింహా, కార్యదర్శి చంద్రమౌళి,రిటైర్డ్ ఉద్యోగులు, మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థినిలకు ఉపాధి కల్పన అవకాశాలు

**నల్లగొండ బ్యూరో, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండలో మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు సహకారంతో, కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ధర్మానాయక్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరవిద్య విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్లగొండలో మహిళలకు ప్రత్యేకంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్టడీ సెంటర్ ఉన్నదని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ వినియోగించుకోవాలని కోరారు. మహిళల కోసం ప్రత్యేకంగా వి హబ్ (తెలంగాణ గౌర్నమెంట్) మహిళల్లో వ్యాపార నైపుణ్యాలను (ఎంటప్రెన్యూర్షిప్) ప్రోత్సహించడానికి "వి ఇనబుల్" అనే ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారని, మహిళా అభ్యాసకుల కోసం నిపుణ ఫెలోషిప్ స్కీం ద్వారా ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు అని, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టి సి ఎస్) తో యూనివర్సిటీకి కీలకమైన ఒప్పందం, "అనువాదిని" అనే సంస్థతో భాషా అనువాద రంగంలో (ట్రాన్స్ లేషన్ సర్వీస్) అవకాశాల కోసం, అలాగే రామనందతీర్థ గ్రామీణ సంస్థ ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. దూరవిద్య నల్గొండ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ మాట్లాడుతూ, చదువే కాకుండా, డిగ్రీ పూర్తయిన వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దూరవిద్య కేంద్రం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ సుంకరి రాజారామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గంట చక్రపాణి మాట్లాడుతూ..డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎన్నో రంగాల్లో కల్పించడం జరిగిందని, చదువుకుంటూ, ఉద్యోగం చేసుకుంటూ చదువుకునే వెసులుబాటు ఉందని వాటిని నల్లగొండ జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కౌన్సిలర్లు,అధ్యాపకులు పాల్గొన్నారు.





# మైలార్దేవ్‌పల్లి చౌరస్తాలో రోడ్డు మరమ్మతులు

**లక్ష్మిగూడ నుంచి వచ్చే వాహనాలకు దారి మళ్లింపు**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 (వార్త వేదిక సూర్య) :**

మైలార్దేవ్‌పల్లి చౌరస్తాలో రోడ్డు మరమ్మతుల పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్‌లో మార్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. లక్ష్మిగూడ వైపు నుంచి వచ్చే వాహనాలు దుర్గా కన్వెన్షన్ ముందు ఉన్న ఎడమ వైపు రహదారి ద్వారా దుర్గా నగర్ చౌరస్తాకు చేరుకోవాలని సూచించారు. మైలార్దేవ్‌పల్లి చౌరస్తా నుంచి దుర్గా నగర్ చౌరస్తా వరకు సింగిల్ వేలో మాత్రమే వాహనాలు అనుమతిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు.లక్ష్మిగూడ వైపు నుంచి మైలార్దేవ్‌పల్లి చౌరస్తాకు వచ్చే వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి. హెచ్. రాజు సూచించారు.

# కాటేదాన్‌లో జరగనున్న బీజేపీ డివిజన్ కార్యవర్గ సమావేశానికి ప్రిపరేషన్ మీటింగ్



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**

కాటేదాన్‌లో జరగనున్న డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహణకు సంబంధించిన ప్రిపరేషన్ మీటింగ్‌ను బీజేపీ మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు సురెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రాబోయే డివిజన్ కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశంలో విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ కార్యవర్గ సమావేశానికి ఇన్‌చార్జ్‌గా జోగు రవి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమం నిర్వహణ, నాయకులు మరియు కార్యకర్తల సమన్వయం, సమావేశం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం, బూత్ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విస్తరించడం, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, అలాగే రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ నాయకులు అదికే రాజు, బల్ల శ్రీనివాస్ యాదవ్, అడికే మహేందర్, వల్లూరి శ్రీనివాస్, గూడూరి అంజయ్య తదితరులు పాల్గొని సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# సివిల్ సర్వీసెస్‌లో ఒకే ఇంటి ఇద్దరు సోదరుల జైత్రయాత్ర

**టౌన్‌షిప్‌కు గర్వకారణంగా**

**వెలిమినేటి విక్రమ్ సింహారెడ్డి, విజయ్ రెడ్డి**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 (వార్త వేదిక సూర్య ) :**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపిఎస్ఈ) తాజాగా విడుదల చేసిన సివిల్ సర్వీసెస్ ఫలితాలలో మన టౌన్‌షిప్‌కు చెందిన ఇద్దరు సోదరులు అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. వెలిమినేటి విక్రమ్ సింహారెడ్డి మరియు వెలిమినేటి విజయ్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఒకే కుటుంబం నుండి ఇద్దరు సివిల్స్ సాధించి రికార్డు సృష్టించారు. వారి కఠోర శ్రమ, అంకితభావం మరియు పట్టుదలే నేడు వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాయని స్థానికులు కొనియాడారు. ఈ విజయం టౌన్‌షిప్ యువతకు గొప్ప స్ఫూర్తినిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కస్తూరి నరేందర్ , జితేందర్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, తాజ్ భాయ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. వారు సోదరుల విజయ యాత్రను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో పాలనారంగంలో ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# జర్పుల పత్యానాయక్ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ మార్చ్ 10 (వార్త వేదిక సూర్య):**



చందంపేట మండలం సంధ్య తండా గ్రామానికి చెందిన జర్పుల పత్యానాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం సంధ్య తండా గ్రామంలో పత్యానాయక్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్పుల పత్యానాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. పత్యానాయక్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి వి ఎన్ రెడ్డి మాజీ సర్పంచ్ జర్పుల లోక్య నాయక్, రమావత్ మోహన్ కృష్ణ, పోలేపల్లి సర్పంచ్ నోముల శ్రీనయ్య, గోసుల శివ, జబ్బు శ్రీశైలం, మున్నా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.








# అమీర్పేట్ 107 సర్వేనెంబర్‌పై కలెక్టర్ నజర్

- వడ్డే మోని దాసు అభ్యర్థనకు పాజిటివ్ స్పందన
- తక్షణ చర్యలకు ఆర్డీవోకు మరియు జిల్లా సర్వే డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆదేశం

**రంగారెడ్డి జిల్లా, మార్చి 10 వార్త వేదిక సూర్య:**
తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలో ఉన్న అమీర్పేట గ్రామంలో గల సర్వేనెంబర్ 107 పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ విషయంలో బాధితుడు మాణిక్యమ్మ గూడెంకు చెందిన వడ్డేమోని దాసుకు న్యాయం చేయమని కందుకూర్ ఆర్డీవో ను ఆదేశించడం జరిగింది. మంగళవారం ఈనెల కొట్టు మహేశ్వరం మండల రెవెన్యూ ఆఫీసర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణ రెడ్డి రావడం జరిగింది. ఈ నేపథ్యంలోనే అమీర్పేట సర్వే నెంబర్ 107 కు సంబంధించి ఆరా తీశారు. తక్షణ చర్యలకు సంబంధించి ఆర్డీవోను ఆదేశించడం జరిగింది. రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం 107 సర్వేనెంబర్ లో తన భూమిలోకి ఇతరులు తాను దళితుడిని అనే నిర్లక్ష్యంతో దౌర్జన్యంగా ప్రవేశించి పోలీసుల సహకారంతో అక్కడ రిసార్టుకు రోడ్డు వేశారని దాసు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే మహేశ్వరం మండల సర్వేయర్ 107 సర్వేనెంబర్ కు హద్దులు కూడా నిర్ణయించారని, అయితే వాటిని తొలగించి మరి తన భూమిలో రోడ్డు వేశారని కూడా ఆయన కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నారాయణరెడ్డి తక్షణమే తగిన చర్యలు తీసుకొని దళితుడు అయిన బాధితుడికి న్యాయం చేయాలని చేయాలని కందుకూరు ఆర్డీవోను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కోర్టు ఉత్తర్వులు మేరకు నడుచుకోవాలని వాటికి హద్దులు కూడా నిర్ణయించాలని కూడా ఆర్డిఓ దృష్టికి చేస్తూ, ఈ సందర్భంగా పూర్తి న్యాయం చేయడంలో కందుకూరు ఆర్డీవో మరియు రంగారెడ్డి జిల్లా సర్వే ఆఫీసర్ తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి సందర్భంగా ఆదేశించారు. తో వడ్డే మోని దాసు ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. దళితుల చట్టాలు అమలులో ఉన్నప్పటికీ తనకు తన కుటుంబానికి బంధువులకు జరుగుతున్న అన్యాయాలపై దళితుల చట్టాల ఉల్లంఘన పై కలెక్టర్కు వివరించడం జరిగింది. దీంతో ఎలాంటి అన్యాయం జరగనివ్వబోనని చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం అమీర్పేట గ్రామంలోని సర్వే నెంబర్ 107 లో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కందుకూర్ నుంచి వచ్చి హద్దులు నిర్ణయించడం జరిగింది.





# భావి భారత పౌరులే.. నేటి ఉపాధ్యాయులు!

**గణేష్ నగర్ ఎంపీపీఎస్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

**విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఎంఈఓ శంకర్ రాథోడ్**




**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**
విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ, విద్యాబోధనలోని మాధుర్యాన్ని ఆస్వాదించారు. గణేష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నిర్వహించిన 'స్వపరిపాలన దినోత్సవం' సందడిగా సాగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల బోధనా తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడంలో పాఠశాల సిబ్బంది పాత్ర అభినందనీయమన్నారు. గురువులు చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో చురుకుగా, బాధ్యతాయుతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇదే సత్ప్రవర్తనను జీవితాంతం కొనసాగించాలని కోరారు. సీనియర్ ఉపాధ్యా యురాలు సుధ మాట్లాడుతూ.. క్రమశిక్షణ లేని విద్యార్థి జీవితంలో రాణించలేడని, చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే పరిపూర్ణమైన గుర్తింపు లభిస్తుందని హితవు పలికారు.. రోజంతా ఉపాధ్యాయుల పాత్రలో ఒదిగిపోయిన విద్యార్థులు.. గణితం, భాషా అంశా లను తోటి వారికి వివరిస్తూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, శరత్ బాబు, సరోజ, సంతోష తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి

**చౌటుప్పల్ మార్చి 10 వార్తావేదిక సూర్య**
ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి ఆధ్వర్యంలో సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించడం జరిగింది. అలాగే సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలను ఆవిష్కరించి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ పాల్గొని మాట్లాడుతూ, భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అని ఈ దేశానికి సావిత్రి భాయి పులి చేసిన సేవలను కొనియాడారు, సావిత్రిబాయి పూలే అనగారినా వర్గాల అభ్యున్నత కోసం ఎంతో పాటుపడారని అన్నారు ఇలాంటి మహనీయులను ఆదర్శంగా నేటి తీసుకొని నేటి మన యువత ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు ఉదరి వెంకటేష్ మహజన్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బర్రె సుధాకర్, చేకూరి బాబు, ఎమ్మార్పీఎస్ పంతంగి గ్రామ శాఖ అధ్యక్షులు బోయ శ్రావణ్ కుమార్, బోయ అరవింద్, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ



**చౌటుప్పల్ మార్చి 10 వార్తా వేదిక సూర్య**
చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో మార్చి 13,14,15, తేదీలలో వార్షిక బ్రహ్మోత్సవాలలో 15, తేదీన శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఆహ్వాన శుభ పత్రిక ఆవిష్కరణ చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎలక రాజు మల్లేష్,ఉదరి శ్యామ్,ఉష్కాగులశ్రీనివాస్, కాసుల వెంకటేష్, ఆరుట్ల లింగస్వామి,చేవగోని మహేష్ గౌడ్, గంగిరెడ్డి నాగలక్ష్మి, ఊదరి మారయ్య, గట్టు పవన్ , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీనీ అడ్డుకుంటే వదిలిపెట్టం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



**యాదగిరిగుట్ట, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**
అసెంబ్లీ ని ఎలా అడ్డుకోవాలన్న దానిపైనే బిఆర్ఎస్ ఎమ్మెల్యే లకు శిక్షణ ఇచ్చినట్లు కేటీఆర్ మాటలను చూస్తే అర్థమౌతోందన్నారు. శిక్షణ తర్వాత కూడా కేటీఆర్ తీరులో ఏ మాత్రం మార్పు లేదని..ఆరు గ్యారెంటీల అమలు పైన అసెంబ్లీ లో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని కేటీఆర్ అంటున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండున్నర యేళ్లు కూడా కాలేదు.. అంటే సగం కాలపరిమితి కూడా పూర్తి కాలేదు. అప్పుడే హామీలపైన కేటీఆర్ ఎగిరెగిరి పడుతున్నారు. ఇప్పటికే సాధ్యమైన హామీలన్నింటిని నేరవేర్చాం.. మేం చెప్పని పథకాలను కూడా అమలు చేస్తున్నాం..కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చినా మా ముఖ్యమంత్రి గుండె ధైర్యంతో పోరాటం చేస్తున్నారు..పదేళ్ల పాటు అధికారంలో ఉండి కనీసం సగం హామీలను కూడా నేర్చక ప్రజలను మోసం చేసి బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయింది..అన్ని వర్గాలను ఘోరాతి ఘోరంగా మోసం చేసిన చరిత్ర కేసీఆర్ ది. దళితుడిని ముఖ్యమంత్రి ని చేస్తామని చెప్పి దగా చేశారు..దళిత బంధు పేరుతో మోసం చేశారు. గిరిజనులకు మూడెకరాల భూమి అని కనీసం మూడు అడుగులు కూడా ఇవ్వలేదు..బీసీలకు బీసీ బంధు అని చెప్పి ద్రోహం చేశారు..రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తామని చెప్పి అన్యాయం చేశారు..నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారు.. ఉద్యోగాలు భర్తీ చేయకుండా అన్యాయం చేశారు. మీరు చేసిన మోసం అంతా ఇంతా కాదు..అసెంబ్లీలో ఇప్పటికే అనేక సార్లు మిమ్మల్ని కడిగేశాం.. ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించారు..అయినా కూడా మీలో మార్పు రావడం లేదు..కేటీఆర్ ..నీకు దమ్ముంటే ప్రతి పక్ష నేత కేసీఆర్ ను అసెంబ్లీకి తీసుకురా..ఆయన ప్రతి ప్రశ్నకు ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి సమాధానం చెపుతారు..ప్రతిపక్ష నాయకుడి ని ఫామ్ హౌస్ లో కూర్చో బెట్టి నువ్వు, హరీష్ రావు కలిసి కుట్ర చేస్తానంటే చూస్తూ ఉర్కోం..అసెంబ్లీ ని అడ్డుకుంటే వదిలిపెట్టం.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక భరోసానిచ్చిన సుద్దాల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ 20000 రూపాయలు..

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆర్థిక సహాయం.**

**బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం**

**సుద్దాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ.**




గుండాల వార్తవేదిక సూర్య మార్చి 10 :
సుద్దాల గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన పడకంటి నరసింహ చారి కుటుంబానికి దీ=ూ సుద్దాల గ్రామ శాఖ తరపున ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని సుద్దాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామాషాక తరుపున మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా .5,000 సహాయం అందించగా, పార్టీ గ్రామ శాఖ తరపున రూ.15,000 ఇవ్వడంతో మొత్తం రూ.20,000 ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అనారోగ్యంతో కుటుంబ సభ్యుడిని కోల్పోయిన ఈ కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం బాధ్యత గా భావిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సమయంలో పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కుటుంబానికి అండగా నిలవడం మానవతా ధర్మమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీది పండరి, సుద్దాల సర్పంచ్ గడ్డమీది మహోదయ గౌడ్, ఉపసర్పంచ్ కాసం నగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపల్లి మొగులాలు తోటకూరి బిక్షం, వై రాములు, యమగాని వెంకటేష్, రాజు, వెంకన్న, నరసింహులు, ఎల్లయ్య, చిన్న సోమయ్య, దశరథ, జంగా చారి, సత్తయ్య, రవి, మల్లారెడ్డి తదితరులు పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు.



## సావిత్రీబాయి పూలే ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి

**నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**

**రాజేంద్రనగర్‌లో ఘనంగా సావిత్రీబాయి వర్ధంతి వేడుకలు**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**
ఎన్ని అడ్డంకులు ఎదు రైనా వెనకడుగు వేయ కుండా అక్షర జ్ఞానాన్ని పంచిన ధీరవనిత సావిత్రీ బాయి పూలే అని, ఆమె పోరాట పటిమ నేటి యువ తకు నిత్య స్ఫూర్తిదాయక మని రాజేంద్రనగర్ నియో జకవర్గం నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురా లు, సామాజిక సంస్కర్త సావిత్రీబాయి పూలే వర్ధంతిని రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పువ్వులతో, ఘనంగా అలంకరించారు. పలువురు వక్తలు పాల్గొన్ని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజక వర్గం నవయువ యూత్ క్లబ్ ప్రతినిధులు చురుగ్గా పాల్గొన్ని. క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, మరియు సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, మహిళలు చదువుకు ఆమడ దూరంలో ఉన్న రోజుల్లోనే ఎన్నో అవమానాలను భరించి వారికి అక్షర జ్ఞానాన్ని అందించిన మహనీయురాలు సావిత్రీబాయి అని కొనియాడారు. ఆమె చూపిన బాటలోనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. నేటి యువత ఆమెను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు సావిత్రీబాయి వేసిన పునాదుల వల్లే నేడు స్త్రీలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని కొనియాడారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో సామాజిక చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని వారు తెలిపారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆమె బాటలో నవయువ యూత్ క్లబ్ సామాజిక సేవలో ముందుంటుందని వారు స్పష్టం చేశారు.

## అక్షర యోధుడు.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనకు ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భారీ విరాళం

**కొత్తపేట చౌరస్తాలో 27 అడుగుల భారీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు**

**అండగా నిలిచిన సంకూరి జయప్రకాష్**

**రూ. 1,01,116/- విరాళం అందజేత**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 (వార్త వేదిక సూర్య) :**
తెలంగాణ గడ్డపై ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఖ్యాతిని చాటి చెప్పేలా, కొత్తపేట చౌరస్తాలో ప్రతిష్టించనున్న 27 అడుగుల భారీ కాంస్య విగ్రహ నిర్మాణానికి ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. పద్మశాలి జాతి గర్వించదగ్గ బిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు బాపూజీ స్మారకార్థం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి ట్రస్ట్ ప్రతినిధి మరియు ప్రముఖ సామాజిక వేత్త సంకూరి జయప్రకాష్ స్వయంగా చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన కమిటీకి రూ. 1,01,116/- (ఒక లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు) చెక్కును అందజేశారు. బాపూజీ కేవలం పద్మశాలి కులానికే కాకుండా, యావత్ తెలంగాణ సమాజానికి ఆదర్శప్రాయులని, వారి విగ్రహం కొత్తపేటలో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని జయప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... తెలంగాణ కోసం, నేతన్నల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. కొత్తపేట చౌరస్తాలో వారి భారీ విగ్రహాన్ని ప్రతిష్టించడం మనందరికీ లభించిన గొప్ప గౌరవం. ఈ పవిత్ర కార్యంలో ఎల్బీన గర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భాగస్వామ్యం కావడం మా అదృష్టంగా భావిస్తున్నాం. పద్మశాలి సోదరులందరూ ఐకమత్యంతో బాపూజీ బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు, పలువురు పద్మశాలి సంఘం నేతలు, మరియు బాపూజీ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొని, ఆర్థిక సాయం అందించిన జయప్రకాష్ ను అభినందించారు.



## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 10 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ డివిజన్‌లో స్త్రీల విద్యాభివృద్ధి, మహిళా హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళా విద్యకు మార్గం చూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. సమాజంలో ఉన్న అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ మహిళలకు విద్య అందించడానికి ఆమె చేసిన కృషి అపారమని తెలిపారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొని సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పించారు.






### భువనగిరి పట్టణంలో వార్డు సమస్యలపై

# ఇంటింటికి సిపిఎం

**రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి మార్చి 10 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి పట్టణంలో 35 వార్డులలో వార్డులోని సమస్యలను తెలుసుకోవడానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వార్డులను సర్వే చేస్తూ ఇంటింటికి సిపిఎం కార్యకర్తలు వస్తున్నారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని అనేక సమస్యలు వెలికి తీసి వాటి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని వార్డులోని సమస్యలను ప్రజలను చైతన్యపరిచి వాటిపై ఉద్యమాలు చేద్దామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య ఎన బోయిన లింగం మూర్తి వల్దాస్ వెంకటేష్ కొత్త లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీ సొమ్ము తీసుకుని మేం ఇళ్లు కట్టుకోలేదు

**మా సొమ్ము మీద ఇలా చేయడానికి మీకే మాత్రం అర్హత లేదు**

**కాంగ్రెస్ సర్కార్‌పై వెలుగుమట్ల బాధితురాలు ఫైర్**

హైదరాబాద్, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)

ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడ బెట్టుకుని కట్టుకున్నఇళ్లను రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరించిన తీరుతో పేదలకు నిలువ నీడ లేకుండా పోయింది. కాంగ్రెస్ సర్కార్ పేదలను వారి ఇళ్లలో నుంచి బలవంతంగా ఖాళీ చేయించి ఇళ్లను కూల్చేసింది. ప్రభుత్వ చర్యలతో భూదాన్ భూముల్లో ఇండ్లను కోల్పోయిన పేదలు నిర్ధాక్షిణ్యంగా రోడ్డున పడ్డారు. కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యంపై వెలుగుమట్ల బాధితురాలు తీవ్రంగా మండిపడ్డది. ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. ఇల్లు కోల్పోయిన వాళ్ల ఆవేదనను పంచుకుంది. మా భూములు మాకివ్వాలి.. మీరిచ్చేది కాదు.. మిమ్మల్ని ఇవ్వమని మేం అడగడం లేదు. ముందు రండి. లా అండ్ ఆర్డర్ ప్రకారంగా వెళ్దామని అడుగుతున్నాం. ఒక్కొక్కరికి నష్టపరిహారాలు చెల్లించాలి. మీ సొమ్ము తీసుకుని మేం ఇళ్లు కట్టుకోలేదు. మా సొమ్ము మీద ఇలా చేయడానికి మీకే మాత్రం అర్హత లేదు. అక్కడున్న ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసింది. కట్టుబట్టలతో ఇండ్లలో నుంచి బయటకు వచ్చి నిరాశ్రయులైన బాధితులు సామాగ్రితో చెట్ల కింద, వాహనాల్లో తలదాచుకుంటున్న దృశ్యాలు ఇప్పటికే అందరినీ కలిచి వేస్తున్నాయి. వెలుగుమట్ల బాధితుల దయనీయ పరిస్థితి ఎలా ఉందో కళ్లకు కట్టినట్టు చూపించే దృశ్యాలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని తెలిసిందే.

## ముగిసిన శ్రీ పెరవలి రంగనాథ స్వామి ఆలయం హుండీ లెక్కింపు

**పెరిగిన వార్షిక బ్రహ్మోత్సవాల ఆదాయం**

**కార్యనిర్వహణ అధికారి వీరయ్య**

మద్దికేర, మార్చి 10 (వార్తా వేదిక సూర్య)

మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామం నందు వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పెరవలి రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో పాలక మండల సభ్యుల ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం రోజున హుండీ లెక్కింపును చేపట్టారు. హుండీ లెక్కింపు అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి వీరయ్య, ఆదోని డివిజన్ తనిఖీ అధికారి వెంకటేష్ లు మాట్లాడుతూ శ్రీ పెరవలి రంగనాథ స్వామి హుండీను లెక్కించగా 15,96,324 రూపాయల ఆదాయం వచ్చిందని, ఇందులో స్వామివారి సేవా టికెట్లు, రంగనాథ స్వామి వారి కల్యాణ చదివింపులు ఉభయముల ద్వారా 7,11,558 రూపాయల ఆదాయం వచ్చినదని అధికారులు తెలియజేశారు. గత సంవత్సరం శ్రీ రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలతో పోలిస్తే 2026 సంవత్సరపు వార్షిక బ్రహ్మోత్సవాలకు 1,47,885 రూపాయల ఎక్కువ ఆదాయం వచ్చినదని వారు తెలియజేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం శ్రీవారి ఆదాయం పెరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య, ఆదోని డివిజన్ తనకే అధికారి వెంకటేష్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అర్చకులు కోమండూరి రంగనాథచార్యులు, పాలక మండల చైర్మన్ పారా రవి, పాలక మండలి సభ్యులు వెంకటగిరి స్వామి, నెట్టికంటయ్య, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, ఈశ్వరమ్మ, శ్రీనివాసులు, నాగప్ప, గోపాల్, పెరవలి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, మద్దికేర పోలీస్ సిబ్బంది, రంగనాథ స్వామి భక్తులు, సేవకులు, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






# ఘాట్ రోడ్డు పనులను పరిశీలించిన కలెక్టర్

యాదగిరిగుట్ట మార్చి 10 (వార్త వేదిక సూర్య) :

మంగళవారం యాదగిరిగుట్ట లో దేవస్థానం కోసం కొండపైకి వెళ్లేందుకు ఎంట్రీ ఫ్లై ఓవర్ నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనుల పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పనులు ఏ ఏ దశలో ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకుంటూ, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు సురక్షితంగా ప్రయాణించేలా ఘాట్ రోడ్డు పనులను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ అధికారి సరిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







# సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు ఘన సన్మానం చేసిన ముట్టుకులోజు వెంకటాచారి

చౌటుప్పల్ మార్చి 10 వార్తావేదిక సూర్య.

చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నలుగురు కౌన్సిలర్లు, 4 వార్డు కౌన్సిలర్ ఊదరి యాదయ్య, 5 వార్డు కౌన్సిలర్ కొయ్యడ శేఖర్ గౌడ్, 6 వార్డు కౌన్సిలర్ ఆలే శ్రీలత- చిరంజీవి మరియు గడ్డం ఇందిరా-రాజారత్నం ని ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.వి చారి, ఉపాధ్యక్షులు రాజుల ఆంజనేయులు మరియు ప్రధాన కార్యదర్శి సిల్వేరు యాదేష్ అలాగే నాలుగు వార్డుల ప్రజలు కలిసి ఘనంగా మంగళవారం సన్మానించారు.









## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్

దేవరకొండ మార్చి 10 (వార్తా వేదిక సూర్య)

చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల వార్షిక (జాతర ) బ్రహ్మోత్సవాలలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఉండి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఇందిరమ్మ





ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రకణాళిక కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు.





## శ్రీ శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ మార్చ్ 10 (వార్తా వేదిక సూర్య):

చింతపల్లి మండల పరిధిలోని తిదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ





ఈ ప్రాంత ప్రజలు స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంక ణాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి, కోండల్ నాయక్, నిరంజన్ గౌడ్, శీమర్ల క్రిష్ణ యాదవ్, మోతిరాం నాయక్, జైపాల్ నాయక్, గడ్డం శేఖర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నారసింహుని హుండీ లెక్కింపు



**యాదగిరిగుట్ట మార్చి 10( వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి హుండీలను మంగళవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. ఎస్పీఎఫ్ హోంగార్డుల భద్రత నడుమ స్వామి వారి హుండీలను కొండకింద సత్యనారాయణ స్వామి మండపంలోకి తరలించి ఈవో భవాని శంకర్ పర్యవేక్షణలో కౌంటింగ్ చేపట్టారు. భక్తుల నుండి వచ్చిన 28 రోజుల హుండీ ఆదాయం రూ.1,86,44,511 రూపాయలు వచ్చాయి. స్వామివారికి మిశ్రమ బంగారం 57 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోల 750 గ్రాములు విదేశీ కరెన్సీ అమెరికా329 డాలర్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్స్, ఆస్ట్రేలియా30, కెనడా 160 డాలర్స్, ఇండోనేషియా1000, మలేషియా 10, సౌత్ ఆఫ్రికా 50, బ్రెజిల్ 5, రియల్ 3, ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ. . మోత్కూరు, మార్చి 10. (వార్త వేదిక సూర్య ): మండలంలోని అనా జిపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి సహా విద్యార్థులకు పాఠాలు బోధించడం, బ్లాక్ బోర్డు ముందు పాఠాలు చెప్పడం వంటి ప్రశ్నలు అడగటం సహచర విద్యార్థులు సమాధానం రాబట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం అందర్నీ ఆకట్టుకునేలా చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను నాయకత్వ లక్షణం పెంపొందించడంతోపాటు బోధన పై అవగాహన పెరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు, తెలిపారు.

## విద్యుత్ వినియోదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి



**మోత్కూరు , మార్చి 10 (వార్తా వేదిక సూర్య):** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అం దించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప ద్మావతి కాలనీలో లోవోల్టేజ్ నివారణ కోసం నూతనంగా మంజూరైన 100 కేవీ ట్రాన్స్ పార్మర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, విద్యుత్ ఏ.ఈ ప్రభాకర్ రెడ్డి తో కలిసి స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు మున్సిపాలిటీ పరిధిలో నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు . వినియోగదారులకు ఏలాంటి విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ కౌన్సిలర్ మెంట రమణ నగేష్,మాజీ కౌన్సిలర్ కూరేళ్ల కుమారస్వామి, లైన్ మెన్లు గూడూరు జాన్ రెడ్డి , మత్స్య గిరి,జెఎల్ ఎం భాస్కర్, కాలనీవాసులు ఎడ్ల సుదర్శన్, ఎడ్ల ప్రవీణ్,గడ్డం లక్ష్మయ్య,సతీష్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన

## సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూరు (ఎం), మార్చి 10, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సర్వేపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన పది లక్షల విలువగల సిసి రోడ్డు పనులను, సిఆర్ఆర్ నిధుల తో మంజూరైన సుమారు 5 లక్షల విలువగల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏశబోయిన వెంకటేశం, వార్డ్ నెంబర్లు పంది మహేష్, కొమ్ము స్వామి,గ్యార నరేష్, మద్రిపల్లి దశరథ,మణిపూరి మార్కండేయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏశబోయిన రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకుంట్ల రంగా రెడ్డి, కల్వకుంట్ల సుదర్శన్ రెడ్డి,మల్లెల సిద్దులు,దంతురి విజయ్ కుమార్, ఏశబోయిన స్వామి, కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు జక్క దయాకర్ రెడ్డి, కల్వకుంట్ల అమరేందర్ రెడ్డి,రిటైర్డ్ ఎంఈఓ కుకునూరి నర్సింహా రెడ్డి, మేడి వెంకటేష్,మచ్చ నర్సింహా, కారోబార్ పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి

▶▶ **మున్సిపల్ చైర్మెన్ వెంకన్న**

**మోత్కూరు, మార్చి 10 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్లు ,పి.హెచ్.సి.డాక్టర్లు ప్రోత్సహించాలని మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీ.హెచ్.సి. వైద్యాధికారి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ , కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడారు. అనంతరం డాక్టర్ హేమంత్ కుమార్ ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను వైస్ చైర్మెన్ వెంకన్న దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలను ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి. తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 2,7,8,10 వార్డు కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల, గనగాని శైలజ,పన్నాల శ్రీవిద్య, నల్ల మధు ప్రభుత్వ వైద్యాధికారి హేమంత్ కుమార్, సూపర్వైజర్లు దేవకి,సబిత, ఊర్మిళ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

▶▶ **మున్సిపల్ చైర్మెన్ వెంకన్న**



**మోత్కూరు, మార్చి 10( వార్త వేదిక సూర్య ):** సామాజిక అసమానతలు లేకుండా సమాజంలో సగభాగమైన మహిళల సంక్షేమ కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక 1వ, అంగన్వాడి సెంటర్ లో మంగళవారం అంగన్వాడి టీచర్లలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న ఆధునిక సమాజంలో మహిళలు కేవలం వంటింటికి పరిమితం కాకుండా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలు వినియోగించి అన్ని రంగాలలో అగ్రభాగంగా నిలిచాలని కోరారు. మహిళ సాధికారిక సాధన కేవలం విద్య ఉద్యోగం మాత్రమే కాదని, తమ నిర్ణయాలు తామే స్వయంగా తీసుకుని సమాజంలో గౌరవంగా బ్రతకడం తమపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి మహిళలను సంతోష పరిచి ముందుకు పోవాలన్నారు మహిళలు ఎక్కడ పూజింపబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, మన సంస్కృతిలో మహిళలకు అంతటి గొప్ప స్థానం ఉన్నందున మహిళలు తమ కలలను సహకారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత, అలివేలు మంగ,సుమలత, మంగమ్మ ,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట మార్చి 10 ( వార్త వేదిక సూర్య ) :** యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన లబ్ధిదారుడు దూ శెట్టి లలిత- రామచంద్రయ్య గౌడ్, దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు.పట్టుబట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమకు ప్రభుత్వం కల్పించిన ఈ ఇల్లు కల నిజం కావడంతో ఎంతో ఆనందంగా ఉందని, ఇందుకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇం దిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఇల్లు లేని పేదలకు గౌరవప్రదమైన జీవితం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాణి భరత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, వైస్ చైర్మన్ బరిగె రమ్య రామ్ చందర్, 7వ వార్డ్ కౌన్సిలర్ పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, 11వ వార్డ్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు బందారపు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలి



**వలిగొండ:మార్చి 10(వార్తా వేదిక సూర్య) :** ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనుల నిర్మాణంలో ప్రభుత్వ అధికారుల కాంట్రాక్టర్ ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో సంగెం గ్రామ పరిధిలోని ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ లు మాట్లాడుతూ ధర్మారెడ్డి పల్లి కాలువ మరమ్మత్తు పనులను నవంబర్ 22న ప్రారంభించిన నేటికీ 20 శాతం కూడా పనులు పూర్తి కాలేదన్నారు ఇప్పటికే రైతాంగం ఒక పంటను నష్టపోయిందని ఇదే రకంగా పనులు కొనసాగితే మరో పంట నష్టపోయే అవకాశం ఉందని వెంటనే పనుల జాప్యంపై ఇరిగేషన్ శాఖ అధికారులు మరియు స్థానిక భువనగిరి ఎమ్మెల్యే స్పందించి పనులను పరిశీలించాలని త్వరితగతిన పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు మరోవైపున ధర్మారెడ్డి పల్లి కత్వ వద్ద నిర్మాణం చేస్తున్న సైడ్ వాల్ లో ఐరన్ వాడకుండానే కంకర సిమెంట్,డస్ట్ తో నిర్మిస్తున్నారని అది ఏరకంగా నాణ్యత ఉంటుందని ప్రశ్నించారు కాలువ మరమ్మత్తు పనుల వేగం కోసం అధికారులు మరియు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఈనెల 12న చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరుగుతుందని రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ భీమనబోయిన జంగయ్య, నాయకులు ఆకుల మారయ్య,నారి రామస్వామి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి,అంగీటి దేవేందర్ రెడ్డి,దేశపాక రవి,నారి జంగయ్య నారి వెంకటేష్,రోండి మల్లేశం,కేసాని మల్లయ్య,రైతులు పబ్బతి మల్లేశం,ఏనుగు రాంరెడ్డి,సుర్కంటి రామ చంద్రారెడ్డి,కీసరీ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలో 8 మంది గైర్హాజరు

**మోత్కూరు, మార్చి 10 (వార్త వేదిక సూర్య ):** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మంగళవారం జరిగిన పరీక్షలో జనరల్ గ్రూప్ లో 361 మంది విద్యార్థులకు 365 మంది ఒకేషనల్ గ్రూప్ లో 94 మంది విద్యార్థులకు 92 మంది హాజరయ్యారని 8 మంది గైర్హాజరు అయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ పి. విజయలక్ష్మి ఒక ప్రకటన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్‌ను కలిసిన కౌన్సిలర్లు



**మోత్కూరు, మార్చి 10 (వార్తా వేదిక సూర్య):** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ కుమార్ ను మంగళవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బారాస. 3,4 వార్డు కౌన్సిలర్లు సుల్తాన్ స్వామి, కొండ శోభ, సోమల్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో బారాస ప్రభుత్వమే వస్తుందని, ఎవరు అధైర్య పడవద్దని,తాను నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. వారి వెంట బారాస మండల యూత్ నాయకులు దొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా గరుగు రజినీకాంత్ ముదిరాజ్



**మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చ్ 10( వార్తా వేదిక సూర్య):** తెలంగాణఉద్యమకారుల ఫోరం మండల ప్రధానకార్యద ర్శిగా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామానికి చెందిన గరుగు రజినీకాంత్ ముదిరాజ్ నియమితులయ్యారు ఈ మేర కు తెలంగాణ ఉద్య మకారుల ఫోరం జిల్లా చైర్మన్ యాలాల మహేశ్వర్ రెడ్డి ఆయనకు నియామకపత్రం అందజేశారు ఈ సందర్భంగా రజినీకాంత్ ముదిరాజ్ నియమితులయ్యారు ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి బాధ్యత పొగించినందుకు తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అందరికీ అందుబాటులో ఉండి సహకరిస్తానని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి బాల్య మిత్రుల ఆత్మీయ భరోసా

▶▶ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దాల 2001-02 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆర్థిక సహాయం ▶▶ క్రి.శే పడకంటి నరసింహ చారి కూతురు కీర్తన భవిష్యత్తు కోసమై ఫిక్స్ డిపాజిట్ 60,000 ▶▶ బాధపడుతున్న బాల్య మిత్రునికి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక భరోసా ▶▶ కష్ట నష్టాలో, బాధ బాధ్యతలలో బాసటగా నిలుస్తున్న బాల్యమిత్రులు ▶▶ బాల్య మిత్రుల ఐక్యత దేవుడిచ్చిన ఒక గొప్ప వరం

**గుండాల మార్చి 10( వార్త వేదిక సూర్య) :**జీవితంలో స్నేహం అనేది ఒక గొప్ప బంధం. చిన్ననాటి నుండి కలసి పెరిగిన స్నేహితులు కేవలం ఆనంద సమయాల్లోనే కాదు, కష్టకాలాల్లో కూడా ఒకరికొకరు తోడుగా నిలబడితే ఆ స్నేహానికి నిజమైన అర్థం వస్తుంది. అలాంటి హృదయాన్ని తాకే సంఘటన ఈ రోజు చోటు చేసుకుంది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001--02 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు తమ సహపాఠి క్రి.శే. పడకండి నరసింహ చారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. అనుకోని పరిస్థితుల్లో నరసింహ చారి మరణం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి తోడుగా నిలవాలని భావించిన బాల్యమిత్రులు కలిసి ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా 2001--02 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ వంతుగా మొత్తం రూ.60,000లను సేకరించి నరసింహ చారి కుటుంబానికి అందించారు. ఈ మొత్తాన్ని ఆయన కుమార్తె కీర్తన భవిష్యత్తు దృష్ట్యా ఫిక్స్ డిపాజిట్ రూపంలో పెట్టడం విశేషం. చిన్నారి భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం అందరినీ కదిలించింది.స్నేహం అంటే కేవలం కలిసి చదివిన జ్ఞాపకాలు మాత్రమే కాదు, అవసరమైనప్పుడు ఒకరికొకరు తోడుగా నిల బడే మనసు కూడా కావాలి. అదే విషయాన్ని ఈ బాల్య మిత్రులు మరోసారి నిరూపించారు.



కష్టనష్టాల్లో ఉన్న స్నేహితుడి కుటుంబాన్ని ఒంటరిగా వదిలేయకుండా, "మేమున్నాం" అనే ధైర్యం ఇవ్వడం వారి గొప్ప మనసుకు నిదర్శనం.నరసింహ చారి కుటుంబం ప్రస్తుతం ఎదుర్కొ ంటున్న బాధను పూర్తిగా తీర్చలేకపోయినా, స్నేహితుల నుం చి వచ్చిన ఈ ఆర్థిక సహాయం వారికి ఒక పెద్ద ఆత్మస్థైర్యాన్ని ఇచ్చింది. ముఖ్యంగా కీర్తన భవిష్యత్తు కోసం ఫిక్స్ డిపాజిట్ చేయడం ద్వారా ఆమె చదువు, భవిష్యత్తు గురించి కొంత భరోసా కల్పించారు.ఇలాంటి ఉదాహరణలు సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తాయి. మనుషుల మధ్య స్నేహం, ఐక్యత, పరస్పర సహకారం ఎంత ముఖ్యమో ఈ సంఘటన తెలియజేస్తుంది. డబ్బు ఎంత ఉన్నా లేకపోయినా, మనసు ఉంటే ఒకరికొకరు తోడుగా నిలవచ్చు అనే విషయం ఈ బాల్యమిత్రులు చూపించారు.బాధపడుతున్న కుటుంబానికి అండగా నిలబడటం, కష్టాల్లో ఉన్నప్పుడు చేయూత ఇవ్వడం నిజమైన మానవత్వం. ఈ సందర్భంలో బాల్యమిత్రులందరూ కలిసి చూపించిన ఐక్యత, ఆత్మీయత అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది.బాల్య మిత్రుల ఐక్యత నిజంగా దేవుడిచ్చిన ఒక గొప్ప వరం. జీవితంలో ఎన్నో మార్పులు వచ్చినా, చిన్ననాటి స్నేహం మాత్రం ఎప్పటికీ నిలిచే బంధం. ఆ బంధం కష్టసమయంలో సహాయం రూపంలో బయటపడితే అది మరింత గొప్పదిగా మారుతుంది.ఈ బాల్యమిత్రులు చేసిన సహాయం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, అది ఒక కుటుంబానికి ఇచ్చిన ఆత్మీయ భరోసా, ధైర్యం, ప్రేమ. సమాజంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింత పెరగాలని అందరూ కోరుకుంటున్నారు.



పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు
ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు
శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా
మా వార్త వేదిక సూర్య దినపత్రిక
ద్వారా తెలియజేయగలరు.
పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**